19వ కథ

# దక్షిణం వైపు వాటా

## శృంగార కథా మాలిక

త నలాటివాడు పెళ్ళి చేసుకోవడం తప్పు అని రాంబాబు భావిస్తుంటాడు. 'ఆ విషయం తన భార్య ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేకసార్లు చెప్పింది. అవును! నల్లగా, చింతమొద్దులా ఉంటాడు, బండ మనిషిలా కనబడతాడు. చదువుకొని ఉద్యోగం చేస్తున్నవాడని ఎవరూ నమ్మరు. నాజూకుతనం ఏ కోశానా లేదు. రూపంలోకానీ, నడకలోగానీ, మాటలోగానీ 'సోఫిస్టికేషన్' అస్సలు లేదు' అయినా తను బాధపడడు.

తను బాధపడేది- ఇవన్నీ తెలిసి పెళ్ళి చేసుకొన్న గౌరి ఇప్పుడు తనను తప్పు పట్టడమేమిటని. తను పెళ్ళి చూపులకు రంగుపూసుకుని వెళ్ళలేదే! తన రూపం తనకు తెలుసు. అందుకనే తెల్లగా, అప్సరసలా ఉన్న అమ్మాయి కనబడగానే ఎగిరి గంతేసి కానీ కట్నం అడక్కుండా, ఏమీ కోరకుండా గుళ్ళో పెళ్ళి చేసుకున్నాడు. ఆ సమయంలో గౌరికి తను దేవుడిలా కనబడ్డాడు. బీద తల్లిదండ్రులు తనకు కన్నెచెర విడిపించలేరని బెంగపడే రోజుల్లో తనలాటివాడు తారసిల్లితే అలాగే అనిపిస్తుంది మరి!

ఇప్పుడు, పెళ్ళయిపోయింది కాబట్టి తనంటే వెగటు. 'అప్పుడు తెలీలేదు. మరీ ఇంత చీంబోతులా ఉన్నారేమిటి బాబూ' అని తన ముఖంమీదే చీదరించుకొంటుంది. తాము శారీరకంగా కలవడం కూడా క్రమంగా తగ్గిపోయింది. ప్రకృతి సహజమైన వాంఛలకు లొంగి పెళ్ళయిన రెండునెలలు బాగానే కాపురం చేసింది. ఆ తర్వాత నుండి ఈసడింపులు మొదలయ్యాయి. తలకాయ నొప్పి అనేది, లోపల జ్వరం అనేది, మంట అనేది.

ఈ వాటాలో చేరిన దగ్గరినుంచీ కొత్త విద్య నేర్చింది. 'కొంతకాలం పిల్లలు లేకపోతే మంచిది కదూ, మీరు కండోమ్ వేసుకోండి' అనడం ప్రారంభించింది. 'అదైతే ఏదో దూరం ఫీలవుతాను, నువ్వే వేరే ఏర్పాటు చూడరాదూ' అని తనంటే 'అవి నాకు పడవు బాబూ' అంది. ఇవన్నీ ఇంతకుముందే ఉపయోగించి చూసినట్లు. తను బలవంతం చేయలేదు కదా. ఆమె చెప్పినట్టే చెయ్యాల్సి వచ్చింది. కానీ ఈ నిబంధనలతో ఉత్సాహం చచ్చింది.

అసలీ నిబంధనలెందుకొచ్చాయో అనుకోకుండా బయటపడింది. 'ఇలా ఎంతకాలం? మనకి పిల్లలొద్దూ?' అని తనోసారి గోముగా అడిగితే 'ఎందుకూ, నల్లగా చీంబోతుల్లా పుట్టుకు రావడానికా? పక్క వాటా పిల్లల్ని చూడండి. తెల్లగా,నాజూగ్గా, ముట్టుకుంటే కందిపోయినట్టు ఉంటారు. పిల్లలంటే అలా ఉండాలి" అంది.

నిజమే. పక్కవాటా పిల్లలు అలాగే ఉంటారు. మరి వాళ్ళ అమ్మా, నాన్నా ఇద్దరూ అందంగా, తెల్లగా, సన్నగా, నాజూగ్గా ఉంటారు. ఆవిడ కాస్త కండపట్టి- ఎక్కువకాదు, ఉండవలసినంతే - మిసమిసలాడుతూ ఉంటుంది. కానీ ఆయన మాత్రం పీలగా ఉన్నట్టనిపిస్తాడు. కాస్త పొట్టి. కానీ కళైన మొహం. పైగా రిమ్‌లెస్ కళ్ళజోడూ అదీ పెట్టి స్టైల్‌గా, ట్రిమ్‌గా ఉంటాడు. సిగరెట్టు కాలుస్తూ ఇంగ్లీషులోనే ఎక్కువ మాట్లాడతాడు. గట్టిగా గుద్దితే చచ్చిపోతాడేమోననిపిస్తుంది.

కానీ గౌరికి అతనంటేనే చాలా ఇష్టంలా ఉంది. 'అతను ఇంగ్లీషులో మాట్లాడుతుంటే మీరు తెలుగులో సమాధానమిస్తారేం?' అని అడిగిందోసారి. 'అతనిది కాన్వెంటు ఇంగ్లీషు. చకచకా మాట్లాడతాడు. మనదంతా తెలుగు మీడియం. ఆఫీసులో రాయడం తప్ప ఇంగ్లీషు మాట్లాడ్డం మనకు ప్రాక్టీసేది?' అని తను జవాబిచ్చేడు. 'ఖర్మ' అని ముదురు కొట్టుకుంది.

ఇంకోసారి "మీరు సిగరెట్లు అలవాటు చేసుకోలేదేం? అతన్ని చూడండి. సిగరెట్టు పెదాలచివర పెట్టుకొని ఎంత దర్జాగా మాట్లాడుతాడో. ఆ పొగ కూడా సన్నగా, గదంతా పరచుకొన్నట్లు వ్యాపిస్తుంది. మీరూ కాల్చకూడదూ?" అంది.



-బాసూప్రసాద్

"ఏమో అవన్నీ చెడ్డ అలవాట్లని మా ఇంట్లో చెప్పేవారు. చిన్నప్పుడోసారి చుట్ట కాలిస్తే మా నాన్నగారు చావగొట్టారు. శుబ్బరంగా తరవాణీ అదీ తాగి ఆరోగ్యం కాపాడుకొని మంచి అబ్బాయిగా ఉండమన్నారు. నేను ఆయన మాట విన్నాను" అన్నాడు తను సంజాయిషీ ఇచ్చినట్లు.

"మంచి అబ్బాయి కాదు. మొద్దబ్బాయి, బండబ్బాయి అనండి. ఆ చుట్ట అలవాటు చేసుకొన్నా బాగుండేది. అది కాలుస్తూ కూచుంటే అచ్చమైన పల్లెటూరి బైతు అనుకొంటారు" అని ముఖం వికారంగా పెట్టింది.



క్రమంగా తామిద్దరి మధ్యా సాన్నిహిత్యం తగ్గిపోయింది. ఏదో వంటచేసి పెట్టడటం, పుస్తకాలు చదవటం, టీవీ చూడడం– వీటితో ఆమె కాలక్షేపం చేస్తుంది. తనకి ఇలాటి హాబీలు ఏమీ లేవు. ఇల్లు సర్దుతాడు, ఎక్సర్‌సైజులు చేస్తాడు, ఊళ్ళో రోడ్లట్టుకు తిరుగుతాడు. ఈమధ్య పార్ట్‌టైమ్ జాబ్ దొరికింది. వ్యాయామశాలలో పిల్లలకు నేర్పించాలి. అక్కడినుంచి తిరిగొచ్చేసరికే రాత్రి తొమ్మిదవుతుంది. ఎవ్వరైనా మనసుపడితే, గౌరి అనుగ్రహిస్తే, ఆ నియమ నిబంధనలతోలోనే పడక సుఖం. లేదంటే కళ్ళుమూసుకుని పడుకోవటమే.

ఇలా ఎన్నాళ్ళు గడిచేదో తెలీదుకానీ ఓసారి గాలివాన వచ్చి పెరట్లో చెట్టొకటి పడిపోయింది. మురుగు బయటకుపోయేదారికి అడ్డంగా కొమ్మలు పడిపోయేయి. అన్ని వాటాలు ఉన్నా ఒక్కరూ వెళ్ళి దాన్ని తప్పించే ప్రయత్నం చేయలేదు. 'ఇంటాయన ఏదీ చేయించడు' అని తిట్టి పోసుకోవడంగానే కానీ గాలివాన పాడుచేసిన వాటిని స్వయంగా సరిచేసుకొనేందుకు సిద్ధపడలేదు.

మూడోరోజు ఆదివారం. మధ్యాహ్నం రాంబాబు ఆ పని చేద్దామని సమకట్టేడు. టీవీ నేషనల్ ఛానెల్లో తెలుగు సినిమా వస్తోంది. గౌరి దాంట్లో లీనమయిపోయింది. తను పంచె పైకెత్తి కట్టుకొని పెరట్లోకి వెళుతూంటే ఎగాదిగా చూసి "అచ్చం తట్టలు మోసేవాళ్ళా ఉన్నారు" అంది.

"వెళ్ళేది ఆ పనికే కదా, ఇలా కట్టుకొంటేనే సౌకర్యంగా ఉంటుంది" అన్నాడు రాంబాబు.

"పైన బనీను వేసుకొంటే ఏం పోతుంది?"

"బురద అంటుకొంటుంది. పంచె పాతది. పాడైపోయినా ఫర్వాలేదు"

"బండ మనిషీ, మొండి మనిషీ, ఎవ్వరికీ అక్కర్లేని మురికిపని ఈయనకే పట్టింది. రూపం ఎలా ఉన్నా, ఓ దర్జాయైనా ఉండాలి. పార పట్టుకుదిగితే కూలీవాడనుకొని వీధిలో వాళ్ళు కూడా పిలుస్తారు. ఆ పార్ట్ టైం జాబు కూడా చేద్దురుగాని. ఛీ! ఛీ! పరువు తీసే పనులూ, మీరూ. మీరక్కడ ఉండగా నేను బయటకే రాను. ఆ పనన్నీ పూర్తిచేసి శుభ్రంగా స్నానం చేశాకే ఇంట్లో అడుగు పెట్టండి. తువ్వాలు ముందే బాత్‌రూమ్‌లో పెట్టుకోండి. నన్ను పిలిస్తే రాను" అంది గౌరి ముఖం మొటమొటలాడిస్తూ.

ఓ గంట పోయేసరికి రాంబాబుకి విపరీతంగా చెమట పోసింది. ఒళ్ళంతా బురదయ్యింది. కానీ చెట్టుకొట్టి పడేయగలిగేడు. కాలవలోంచి అడ్డు తీసేశాడు. మట్టి ఓ మూల పోయడం ఎలాగా అని చూస్తుంటే పక్కవాటా రాధ వచ్చి పక్కన నిలబడింది.

తనలాగే పనిచేయడానికి వచ్చినట్లుంది. పాత జాకెట్టూ, చీరా వేసుకొంది. పనివాళ్లలాగే చీర కచ్చాపోసి పైకి ఎగ కట్టింది. జాకెట్టు బొత్తాలు సరిగ్గా లేవు. అక్కడక్కడ పిగిలి వట్టుంది. లోపలేమీ వేసుకోలేదు. పైట బిగించి దోపడంవల్ల తెల్లటి, పల్చటి పొట్ట ఎండలో తళతళలాడుతూ మెరుస్తోంది. సరదాగా, మారు వేషంలో వచ్చిన మహారాణిలా ఉంది కానీ పనిమనిషిలా లేదు. నవ్వుతూ పలకరించింది–


"అంత పనీ మీరేచేస్తే ఎలా? నాకు చెప్పండి" అంటూ–

"అబ్బే, మీరు చేయడం ఏమిటి? ఆ గమేళా ఇలా ఇవ్వండి"

"మీరు మాత్రం ఎందుకుచేయాలి?"

"నేంటే బండవాణ్ణి. ఇటువంటి వాటికి తప్ప మరెందుకూ పనికిరాను. మీలాటి వాళ్ళు ఇలా బురదలోకి రాకూడదు"

"ఇదిగో ఈ చెమట చూశారా? ఈ మట్టి చూశారా? అరగంట నుంచీ ఆమూల పనిచేస్తున్నాను. మీ ధ్యాసలో మీరుండి గమనించలేదు కానీ నేనూ బాగానే పనిచేశాను. మా వాళ్ళంతా టీవీ చూస్తున్నారు. ఆ హీరో సినిమా నాకు పరమబోరు. మా ఆయనలాగే ఆడంగిలా ఉంటాడు.




ఏదో పనిమీద పెరట్లోకి వచ్చి చూస్తే మీరొక్కరూ పనిచేస్తున్నారు పాపం. వెంటనే ఈ డ్రెస్ వేసుకొచ్చి నేనూ ఓ మూల మొదలుపెట్టాను. రండి, ఇద్దరం కలిసిచేస్తే త్వరగా అయిపోతుంది" అంటూ చనువుగా చేతిలో పార లాక్కుని మట్టిని గమేళాలోకి ఎత్తుకొంది.

ఓ అరగంట గడిచేసరికి పని దాదాపు పూర్తయిపోయింది. "మీరింక వెళ్ళండి. బాత్‌రూమ్ కప్ప బాగుచేసేసి, నేనూ పని ఆపేస్తాను" అన్నాడు రాంబాబు.

"రండి, అదీ కలిసే చేద్దాం" అంటూ బాత్‌రూమ్‌లోకి వచ్చింది. అంత చిన్నగదిలో మసలడంతో ఒకరి ఒళ్ళు మరొకళ్ళకి తగిలింది. ఒకటి రెండుసార్లు 'సారీ' అని, ఆ తర్వాత అనడం మానేశారిద్దరూ. నిచ్చెన ఎక్కి, దిగడంతో రాధ ఒళ్లు కూడా బాగా కనబడింది. రాంబాబు చూస్తున్నాడని గ్రహించినా ఆమె ఏమీ పట్టించుకోలేదు. పని పూర్తవబోతుండగా నిచ్చెనమీద నుంచి తూలి ఆమె అతనిమీద పడింది. రాంబాబు కంగారుపడి ఆమెను నిలబెట్టబోయేడు.

కానీ ఆమెకు విడిగా నిలబడే ఉద్దేశం లేనట్టుంది. దగ్గరగా జరిగి బిగుతుగా కౌగిలించుకుంది. రాంబాబు తొట్రుపడ్డాడు. విడిపించుకోబోయేడు. ఆమె కౌగిలి మరింత బిగించి గాఢంగా ముద్దు పెట్టింది. అతనికి ఏమనాలో, ఎలా రియాక్టు అవ్వాలో తెలియలేదు– ఎవరైనా చూస్తారు" అంటూ గొణిగేడు.

"ఎవరూ లేరు, రారు. వస్తే పనిలో సాయం చెయ్యాల్సి వస్తుందని భయం. తలుపులు బిడాయించుక్కూచున్నారు లోపల. అది సరే. మీరు అలా దూరదూరంగా వెళ్ళిపోతారేం? అంత అసహ్యంగా ఉన్నానా నేను?" అంది రాధ అతని ఛాతీమీద వేలితో ముగ్గులు వేస్తూ.

"ఛ, ఛ. అసహ్యంగా ఉన్నది నేను. అసలే నా రూపు అంతంతమాత్రం. పైగా ఈ మురికీ, చెమటా ఒకటి"

"మీ ఒళ్ళంటే నాకిష్టం. మగాడంటే ఇలా ఉండాలి. మా ఆయన్లా నంగిరి పింగిరిగా ఉంటే ఏం బాగుంటుంది?"

"కానీ చెమట..."

"నాకిలాగే బాగుంటుంది. నేచురల్‌గా ఉన్నట్లుంటుంది. ఇలా మాటలు చెప్తూనే కాలక్షేపం చేసేస్తారా? లేక..." అంటూ కిలకిలమంది.

రాంబాబు ఆకలికొన్న సింహమే అయిపోయాడు. ఆమె చీరను ఒక్కఊపులో గుంజేశాడు. అతని బండ చేతుల్లో ఛాతీ నలిగిపోయి ఆమె కెవ్వుమనబోతే బలంగా తన నోటితో ఆమె నోటిని నొక్కిపెట్టాడు. అంత మనిషినీ కౌగిలి చెదరకుండా అలాగే గాలిలో ఎత్తుకెళ్ళి పక్కనున్న సిమ్మెంటు దిమ్మమీద కూలేశాడు.

రాంబాబు శరీరంతోబాటు మనసులోని ఆలోచనలు కూడా వేగంగా కదలసాగేయి. 'ఇంత మురికిగా ఉన్నా ఈమెకు అసహ్యం వేయలేదేం? ఇదే ఇష్టమంటోందేమిటి? అదేదో కథ చదివేడు. శాలీనుడో ఎవడో? పూలపాన్పుమీద పెళ్ళాం పాలు తెస్తుంటే దూరంగా తోసేసేవాడట. పొలంలో తనతోపాటు పనిచేస్తూంటే తమకం కలిగి అక్కడికక్కడే శృంగారం నెరపేవాట్ట. అలాగే ఉంది ఈ రాధ కూడా. తనలాటి మోటువాడిని, అదీ ఈ బురదా, మట్టీ పూసుకొని ఉండగా వాంఛిస్తోంది, ఆనందిస్తోంది, నేవళంగా కనబడే మొగాణ్ణి తృణీకరిస్తోంది.'

రాధ భర్త శేఖరు గొంతు వినబడింది. "ఇదిగో, పాతపేపర్ల వాడు వచ్చాడు. వచ్చి బేరం చూడు" అంటూ పిలుస్తున్నాడు. రాంబాబు ఆగేడు. రాధ తిట్టుకుంది. "పేపర్లు అమ్మడం కూడా రాదు. పెద్ద మొగాడు! వెళ్ళకపోతే వెతుక్కుంటూ వచ్చేస్తాడు కూడా. తప్పదు ఖర్మ" అంటూ అతి నిరాశతో లేచింది. "ఇంకా అరగంటైనా పాగేది.

పావుగంటైనా ఎక్కడా అలుపూ, సొలుపూ లేదు చూడు" అంటూ తనివితీరా తడిమి ముద్దాడి వెళ్ళిపోయింది.

'జరిగినదంతా కలా?' అని రాంబాబు ఆశ్చర్యపడుతుండగానే మర్నాడు రాత్రి ఎనిమిదిగంటలకు రాధ వచ్చి తలుపు తట్టింది. గౌరి తలుపు తీసింది. "మా ఇంట్లో కిచెన్‌లో స్విచ్ బోర్డు షాక్ కొడుతోందండి. మెయిన్ ఆఫ్ చేసి రిపేరు చెయ్యాలి. మా వారూ, పిల్లలూ ఏదో ఇంగ్లీషు సినిమాకని వెళ్ళారు. రాంబాబుగార్ని కాస్త చూడమంటారా?" అని ప్రాధేయపడింది రాధ.

రాధ లోపలకు వచ్చి "విన్నారుగా? మీరు ఇంటి పన్లకు తప్ప ఇంకెందుకూ పనికిరారని ఆవిడకీ తెలిసిపోయినట్టుంది. వెళ్ళి చూడండి" అంటూ టీవీ చూడడంలో మునిగిపోయింది.

రాధ వాటాలోకి వచ్చి "షాక్ ఎక్కడ ఇస్తోంది?" అని అడిగేడు రాంబాబు. "సగం సగంలో ఆపితే ఎక్కడ ఇస్తుందో తెలీదా?" అంటూ మెయిన్ ఆఫ్‌చేసి రాధ రాంబాబు మీద పడింది.

"సాయంత్రం స్నానం చేయలేదు. చీకటి, చెమట కంపొకటి" అనబోయేడు రాంబాబు.

"చెప్పానా? నాకిదే ఇష్టం" అంటూ రాధ అతని పెదాల్ని కొరికింది. అతను తిరిగి ముద్దాడబోతే "బాకీ తీర్చాలంటే ఇది కాదు పద్ధతి" అంటూ కళ్ళతో సూచించింది. రాంబాబు నిస్సంకోచంగా ఆమె కోర్కె తీర్చడంతో రాధ పొంగిపోయింది. "మావారు ఇవన్నీ అసహ్యం అంటారు. మొగుడూ పెళ్ళాల మధ్య అలా అడ్డుగోడలు పెట్టుకుంటే ఏం బావుంటుంది?" అంటూనే రాంబాబుని తనలో పొదువుకుంది.

నలభై అయిదు నిమిషాల తర్వాతే వారి బంధం సడలింది. ఇద్దరూ చెమటలో స్నానం చేసినట్లయ్యేరు. రాధ ఆనంద తరంగాలలో కొట్టుకుపోతూ కేకలు పెడుతుంటే రాంబాబు భయపడి ఆమె నోటిని తన నోటితో అదిమి ఉంచాడు. అతని పటుబలానికి ఆమె బానిసయింది. అతను వెళుతుంటే "ఈ వారంలోనే మళ్ళీ రావాలి సుమా" అంది.

రెండు నెలలు తిరిగేసరికి రాంబాబు మనస్తత్వంలో చాలా మార్పు వచ్చింది. అప్పటిదాకా అతను ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధపడుతూ శేఖరంటే అసూయపడేవాడు. ఈ రెణ్ణెళ్లలో రాధని ఏడుసార్లు అనుభవించాక, ఆమెకు తనంటే తడవతడవకూ పెరుగుతున్న మోహం చూశాక అతనికి నమ్మకం కుదిరింది– తన లాటి వాళ్లంటే ఇష్టపడే ఆడవాళ్ళు ఉంటారని. భార్యమీద జాలి కలిగింది. తనమీద అసహ్యంతో ఇంతటి ఆనందాన్నిచ్చే శృంగారానికి వెలి అయినందుకు.

'పోనీ ఆమెను శేఖరుతో కలవనిస్తే తప్పేముంది? తను పరస్త్రీ వద్ద సుఖం పొందుతున్నట్టే, ఆమెనూ పర పురుషుడి వద్ద సుఖం పొందనీ. వారానికోసారి ఆ అరగంట సుఖం పొందితే వారంలో మిగతా టైమంతా కులాసాగా కనబడుతుంది. నవ్వుతూ పలకరిస్తుంది. అంతకంటే కావాల్సింది ఏముంది? తనకు అనుభవంలో తెలిసివచ్చిన విషయం ఇది. వాళ్లిద్దరికీ ఏకాంతం కలగజేస్తే సరి! రాధ తనను ప్రోత్సహించలేదూ! గౌరికి శేఖరం మీద ఇంకా అంతకంటే వ్యామోహం ఉంది. తప్పకుండా అతన్ని వశపరచుకుంటుంది. అలా అయితే ఆమెకూ, శేఖరుకూ, తనకూ ముగ్గురికీ సుఖం' అనుకొన్నాడు.

### హైకూలు

నదికి
దీపాల తోరణం
బ్రిడ్జిమీద లైట్లు.

కెమీలియా పువ్వా!
నాకు నీ
పేరు మాత్రమే తెల్సుకదా!

కొబ్బరి చెట్టు
సూర్యుణ్ణి పూసింది
సాయంత్రం.

సాయంత్రం మిగిల్న వెలుగు
తొంగి చూసింది
మబ్బు సందుల్లోంచి.

పొలిమేరలో ఉన్నానని
గాలితో కబురంపింది
వర్షం.

కాలిబాట తిన్నగా
సూర్యుడి దగ్గరికి పోతోంది
ఈ సాయంత్రం.

ఆగిన వర్షం
మారునీ హృదాయన్నీ
వదల్లేదింకా.

—స్వర్ణ ఫణిరాజ్

గౌరికి చాలా సంతోషంగా ఉంది. భర్తలో మార్పు వస్తున్నందుకు. 'ఇదివరకు శేఖరు మాటెత్తితే మండిపడేవాడు. ఇప్పుడు 'ఎవరి అందం వాళ్లది' అంటూ మెచ్చుకుంటూ మాట్లాడుతున్నాడు. తనే కల్పించుకొని అతనితో మాట్లాడుతూ 'మా ఆవిడా అదే అంది మీ గురించి' అంటూ తనను సంభాషణలో కలుపుతున్నాడు. రెండు కుటుంబాల మధ్య స్నేహం పెరిగింది.

రాధ ఈయన్ని పనులకు బాగా వాడుకొంటోంది. ఇంట్లో ఏమొచ్చినా పిలుస్తుంది. బయటకు పిలుచుకుపోతుంది. ఈయన ఇలాటి పనులకే తగినవాడని ఆవిడకి తెలిసిపోయిందేమో. ఇవాళ సాయంత్రం పిల్లల్నీ, తననూ ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్ళమని అడిగి లాక్కెళ్లింది. శేఖరు అంతదూరం నడవలేడట. అతను మరి నేవళంగా పెరిగినవాడు. ఈయన లాగా బండమనిషా, ఏమన్నానా? ఇంట్లో ఒక్కడూ కూచున్నాడు. వెళ్ళి, రండి ఇద్దరం కలిసి టీవీ చూద్దాం అంటూ పిల్చుకొస్తే?

పిల్చుకొచ్చినా అతను తన మనసును గ్రహించలేదు. టీవీ చూస్తూ దగ్గరగా కూచుని కవ్వించింది. అతని ప్రేమ కలాపాల గురించి జోకులేసింది. అతను బింకం చెడకుండా అలాగే చిరునవ్వు చిందిస్తూ సమాధానాలు చెప్తున్నాడు, కానీ మీద చెయ్యైనా వేయలేదు. కొంటెవాడు. తనే చొరవ తీసుకోవాలి.

గౌరి చొరవ తీసుకొంది. అతని ఒళ్ళోకి తల జార్చి పడుకొని అతని కళ్ళలోకి చూసి సన్నగా కన్నుకొట్టింది. అప్పుడు శేఖరు ప్రతిస్పందించాడు. లాక్కుని ముద్దాడి, తనెంతటి రసికుడో, తన వెంట ఎంతమంది ఆడపిల్లలు పడేవారో చెప్పుకొచ్చాడు. తనంటే ప్రాణాలు వదలడానికి సిద్ధపడిన అమ్మాయి కథ ఒకటి వివరంగా చెప్పాడు. చెప్తూనే గౌరి దుస్తులు తీసేశాడు. తనూ సిద్ధమయ్యేడు.

గౌరికి శేఖరును నగ్నంగా చూడగానే నిరాశ కలిగింది. 'ఇతనికి పెర్సనాలిటీ లేదు' అనిపించింది వెంటనే. అతనిని ఇముడ్చుకొని అతని కదలికలు ఇంకా తీవ్రంగా, తన కోరికలంత తీవ్రంగా ఉంటే బాగుండునని ఆమె కోరుకుంటూండగానే రెండు నిమిషాల్లో శేఖరు విడిపోయేడు. 'అంతేనా' అంటూ మూలిగింది గౌరి మనస్సు. 'అప్పుడే వదిలి పోవద్దు' అంది శేఖరుతో. 'భలేదానివి. ఇంకేం కుదురుతుంది?' అంటూ బుగ్గమీద చిటికేశాడు లేస్తూ.

"నాకింకా ఆకలేస్తోంది. పోనీ ఇంకోలా ట్రై..." అని గౌరి అనబోయేంతలో "ఛ, ఛ, డర్టీ అయిడియాలు చెప్పకు" అంటూ లేచి బట్టలేసుకొని "మళ్ళీ ఎప్పుడు కుదురుతుందో చెప్ప, ఐ విల్ డెఫినెట్లీ ఒబ్లైజ్ యూ సిన్స్ ఐ లైక్ యూ" అంటూ సుతారంగా ముద్దుపెట్టి వెళ్ళిపోయాడు.

గౌరికి ఒళ్ళు మండిపోయింది. "గొప్పలు చెప్పినంతసేపు పట్టలేదు, రావడం పోవడం. మళ్ళీ పిలవాలట కూడా. అదీ తనే! ఇప్పుడు ఉద్ధరించినది చాలన్నట్టు.." అని తిట్టుకుంటూ కూచుంది.

ఇంటికి రాగానే భార్య నవ్వుతూ ఎదురవడం రాంబాబుకి సంతోషం కలిగించింది. తన అంచనా కరెక్టయింది అనుకొన్నాడు. కానీ ఆ రాత్రి గౌరి తనంతట తానుగా దరిచేరడంతో కంగుతిన్నాడు. 'నిరోధ్‌లు అయిపోయాయి. ఈ మధ్య తేవడం లేదు' అన్నాడు మెల్లగా.

'పోదురూ బడాయి, పిల్లలు పుట్టనివ్వండి. మీలా మేన్లీగా ఉంటారు' అంటూ ఆమె అతనిలో లీనమై, తనలో అతన్ని లీనం చేసుకొంది.

ఇదీ రాంబాబు కథ, అర్నెల్ల తర్వాత వచ్చిచూస్తే మరకొరు... ◆